R. No. M. 3152.

12 పేజీలు అర్ధణా

# జమీన్ రైతు

ప్రతిగ్రామం పత్రికల్తో నిండాలె. ప్రతిఒక్కరు చదువు కోవాలె, అనాడు—

లోకానికి అన్నంబెట్టేది నేను-

తిండిలేక మలమల మాడి చచ్చేది నేను- —రైతు.

సంవత్సర చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 8 | శుక్రవారము 23—7—37 | సంచిక 30

# వివిధరాష్ట్రాల్లో కాంగ్రెసు ప్రభుత్వాలేమి చేయుచున్నవి?

## మద్రాసు

గా॥ టి. ప్రకాశం, యాకూబు హుస్సేను గారలు మదరాసు కార్పొరేషను ఏల్డరుమను పదవులకు రాజీనామాలనిచ్చిరి.

గత శాసనోల్లంఘనోద్యమమునందు పాల్గొనుటవలనను, తమ ఉద్యోగాలను కోల్పోయిన గ్రామోద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల ఉద్యోగులనూర్చియు, యింకను జైళ్లలో నున్న రాజకీయ ఖైదీలు, సత్యాగ్రహ ఖైదీలనూర్చియు, వివరములను శాసనసభా కాంగ్రెసు పార్టీ కార్యదర్శికి తెలుపవలయునని కోరబడెను.

ఆగస్టు 16 తేదిన అసెంబ్లీసమావేశం జరుగునని ప్రకటింపబడియుండెను. 16 తేదివాటికి సౌకర్యముగ బడ్జెటునుగురించి ఆలోచించుటకు అవసర గడవులేనందువలన ఆగస్టు నెలాఖరున సమావేశము జరుపుటకు ఆలోచనలు జరుగుచున్నవి.

వివిధపార్టీలవారికిని వేర్వేరుగ స్థానములు ఏర్పాటు చేయబడుచున్నవి. జస్టీసుపార్టీసభ్యులు 17 మంది ప్రత్యేకముగ నుండెదమనిరి. కాంగ్రెసుపక్షమువారు 159. మిగిలినవారు తామే విధముగనుండునది యింకను తెలిపినటులలేదు.

గా॥ బి. సాంబమూర్తిగారు రాష్ట్రకాంగ్రెసు కార్యదర్శిపదవికిని, గా॥ టి. ప్రకాశంగారు రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షపదవికిని రాజీనామాల నిచ్చిరి.

గా॥ బి. గోపాలురెడ్డిగారు రాష్ట్ర, నెల్లూరు జిల్లా వర్కింగుకమిటీలకు రాజీనామాలిచ్చిరి. అఖిలభారత, రాష్ట్రీయ, నెల్లూరుజిల్లాకాంగ్రెసు కమిటి సభ్యులుగ మాత్రముందురు. హిందూస్థాన్ మ్యూచుయల్ యిన్సూరెన్సుకంపెని, భారతలక్ష్మి బ్యాంకు (మచిలీపట్నం, నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకింగ్ యూనియను డైరెక్టరుపదవులను వదలుకొనిరి. నెల్లూరు ఉత్తరజిల్లాబోర్డుకు సభ్యత్వమునకు రాజీనామాయిచ్చిరి.

రాబోవు సమావేశమునకు ఈక్రింది తీర్మానములకు నోటీసు లివ్వబడినవి.

(1) జమీందారులు, జమీను రైతులకు సంబంధించిన సమస్యలగురించి విచారించి, వాటి పరిష్కారార్థము అవసరసలహాలను ఇచ్చుచు ప్రభుత్వమునకు రిపోర్టును పంపుటకొక కమిటి నియమింపబడవలెనని పి. పెద్దిరాజు, యస్. సుబ్బరాజు గారలును,

## పిల్లికి చెల్లాటం - ఎలుకకు ప్రాణసంకటం -

### కోటపోలూరుపై దాడి

పచ్చపెట్టెను పూజించినందుకు జైలుప్రాప్తి

రు 18 ల శిస్తుబాకీకి

రు 10 ల జైలుబత్తా.

రాజాజీ! మాకు శాపవిమోచనం ఎప్పుడు?

వెంకటగిరి దివాణం వారిది కోటపోలూరు గ్రామం. సైయద్ మహమ్మదుసాహెబ్ తనకుండె రెండెకరాలకయ్య పండక కూలిజేసి గుక్కెడుకూడు పుర్తోనేవాడు.

మొన్నటి ఎలక్షన్లలో కాంగ్రెసు అభ్యర్థి వెంకటనారాయణరెడ్డిగారి ప్రచారానికి రథచోదకుడుగా వున్నాడు.

ఈనేరానికి రు 18-12-0 ల శిస్తుబాకీవుంటే గత 18 తేదివాడు సైన్యంతోవచ్చి సాహెబును అరెస్టుజేయించి ప్రైవేటుఖర్చులుగాక ఈనెలాఖరువరకు జైలుబత్తాను రు 10 లు కట్టి నెల్లూరు సివిల్ జైలులో బెట్టారు.

అతని పెళ్లాం బిడ్డలు అల్లోలక్ష్మణాయని కూటికి నీళ్లకు అల్లాడుతున్నారు. ఎన్నాళ్లీ మహాఘోరనరకం?

— ఒక రైతు.




పచ్చపెట్టెను కొల్చినవారిని

పాతి వేయిస్తా—

ఆ ఊ అన్నా వారినంతా

అరెస్టు జేపిస్తా—

గోదావరిడెల్టాలో డ్రెయినేజి నిష్టముగురించి విచారించి దానిఅభివృద్ధికై అవసర సలహాలను సూచించుటకు ఒక కమిటి నియమింపబడవలెనని గంగరాజు, పి. వీరభద్రస్వామి గారలును నోటీసు యిచ్చియున్నారు.

### రోడ్డు సౌకర్యములు

రోడ్డు సౌకర్యములు ఎక్కువచేయవలెనని ముఖ్యముగ గ్రామములకుండే సౌకర్యములు వృద్ధి చేయవలెననియు స్థానికప్రభుత్వ మంత్రివర్గము వారు ఆలోచించుచున్నారు.

### జిల్లాబోర్డులు విధజింపబడవు.

విభజింపబడని జిల్లాబోర్డులు యింకను కొన్ని వున్నవి. కాని యికమీదట యేబోర్డునుకూడా విభజింపకూడదని ఉద్దేశింపబడెను.

### రంగుపెట్టెలు

రంగుపెట్టెల పద్ధతిని జిల్లాబోర్డు మునిసిపాలిటి ఎన్నికలలో ప్రవేశపెట్టవలెనని అనేక మునిసిపాలిటీలు జిల్లాబోర్డులు కోరియున్నవి. ఈవిషయమును గురించి ఆలోచింపబడుచున్నది.

### జిల్లాబోర్డులకు నామినేషనులు

ఇంతవరకుందు జిల్లాబోర్డు నామినేషనుల వినయమై అనుసరింపబడుచున్న పద్ధతిని కాంగ్రెసు మంత్రులు అనుసరింపరని తెలియుచున్నది.

రాజమండ్రి జిల్లాబోర్డుకు ఒకనామినేషను స్థానము ఖాళీగా యుండేగా కాంగ్రెసుమంత్రులు నామినేషను తీసివేసిరి.

### మంత్రులకు మోటారులు

మోటారుకారులు లేని మంత్రులకు ప్రభుత్వ ద్రవ్యమునుండి ఆమోటారులు కొనబడెను. 22 తేదినుండి వీరివుపయోగమునకు ఇవ్వబడెను. వీటికొరకు మంత్రులకివ్వబడు రు 150 లు అలవెన్సునుండి ఖరీదుచేయబడెను.

### మోహర్లాలీ విముదల

మలబారు జిల్లామేజిస్ట్రేటు గారిచేత 144 సెక్షనుక్రింద ఉత్తర్వును ఉల్లంఘించినందులకు

(మిగిలినది 5 వ పేజీ 1 కాలంలో చూడుడు.)




(విమర్శకుడు)

అన్ని పత్రికలమీద నిషేధాలు తొలగిస్తున్న యీ కాంగ్రెసుమంత్రుల ప్రభుత్వపు రివాల్లో నైనా జమీన్‌రైతు పత్రికమీద నిషేధంతొల గించి అకెంటాసప్లయి చేస్తారా నెల్లూరు రెండు జిల్లాబోర్డులవారు?

* * *

మున్సిపల్ హెల్తుఆఫీసరుగారూ! రు 25 ల ఖరీదున మోటారుసైకిల్ అలవెన్సు పుచ్చుకొంటే పుచ్చుకొన్నారుగాని అది కుప్పబట్టిందేమో కొంచెం చూడండి! ప్రజా ప్రబోధవార్ధంకొన్న ఆగ్రామోఫోను, పెట్రోమాక్సులైటు తమయింట్లోనే రిహార్సల్సు జరుపుకున్నయన్నమాట— పౌరులను ఆరోగ్యవంతులున్ని చేయడానికి యివి మార్గాలు కాబోలు! మునిసిపాలిటీవారికి యివన్నీ తెలిసిన ఉదాసీనారే నమకొంటా! ఔను పాపం! ఎన్నని గమనిస్తారు తమయిప్పుడున్న యీ పాలకులం.!

* * *

కాంగ్రెసు మంత్రులు అధికారస్వీకారంతో కూడా యితరమంత్రిత్వాలుండే రాష్ట్రాల్లో కూడా ఎటుల పరిమార్పుకలిగిందో ఆదేవిధంగా రైతులోకం మొత్తుకొని, ఎన్ని సభలు, తీర్మానాలు చేసినా చలించనటువంటి వెంకటగిరి ఎస్టేటులో కూడా చలనం కలిగినట్టుంది. జిల్లాబోర్డు ప్రెసిడెంటుగా వున్నపుడు తన ఎస్టేటులో గ్రామపంచాయతీలు నిషేధించిన కుమార రాజాగారు జమీందారులయినాక ఎస్టేటంతా కోఆపరేటివ్ సొసైటీలతో ముంచబోతారట.

* * *

టౌన్ కాంగ్రెసు ప్రెసిడెంటు, సెక్రటరి రిక్విజిషన్ మీద మీటింగుజరుప నిరాకరిస్తే 11 మంది సభ్యులు సమావేశమై తీర్మానాలు గావించారు. ఈ తీర్మానాలను ప్రెసిడెంటు ఏమిచేస్తాడో?

* * *

శర్మగారు తాను చేయదలచిన పురోభివృద్ధి పనులను పద్ధతులను గురించి ఒక కార్యక్రమం నిర్ణయించుకోవడం, ముందుగా సభ్యులతో యితర ప్రముఖులతో సంప్రతించడం చేసేపోతే మొన్నటి మీటింగులోవలె రసాభాస మౌతుంది.

* * *

స్టోనుహౌసుపేట మిడిల్‌స్కూలు హెడ్ మాస్టరుపనిని డిపార్టుమెంటులో వుండేవారికివ్వకుండా యూనియన్‌వాళ్ యిప్పించి యితరులను ఎన్నికలకుముందునియమిస్తారనే రూమరుకేమైనా ఆధారముందా?

* * *

స్టేషన్ కిళ్లీలకొట్లైనా, జనాలు సంచరించేవైనా మహాప్రళయంగావుంది ఫుండుఅక్కడ సమావేశాలు. ఏసర్వేయరునో గుమాస్తానో తీసేసేందుకు పోట్లాడేదానికన్నా లక్షలసంఖ్యల్లో వుండే బాకీలుపోకుండా వసూలుచేయుడంలోను, పాలాకీలులేకుండా చేయడంలోనే డైరక్టర్లు తమ ప్రజ్ఞావిశేషాన్ని వినియోగిస్తే ఫండుగ్రోతూటాలభాలకూరాంరు.

* * *

డి. ఓ. ఓ. గారూ! నెల్లూరు ఒకస్కూలు మేనేజరు టీచరుచేత అక్విటెన్సురోలులో కేంద్రాలు పెట్టించుకొని జీతం యివ్వనందుకలన యిద్దరికి ముష్టియుద్ధం జరిగిందటనే! విచారించి యిటువంటివి జరక్కుండా తగు కట్టుబాటు గావిస్తారా?

## మద్రాసు అసెంబ్లీ.

మద్రాసు అసెంబ్లీ సమావేశం ఆగస్టునెల 81 తేది జరుగును. బడ్జెటు ప్రవేశపెట్టబడును. జీతాల గురించి బిల్లులు చర్చింపబడునని తెలియుచున్నది.

కాకినాడ జిల్లాబోర్డుకు 20 తేదిన కాంగ్రెసు అభ్యర్థి మేర్ల సత్యంగారు వుపాధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి.

## వెంకటగిరి ఎస్టేటు బాగుపడాలంటే?

ఎస్టేటు బాగుపడాలంటే మొదట చేయాల్సింది లంచగొండులను, నిర్యకలపాలను కారకులను మున్నగువారినంతా తొలగింపబడాలె. నౌకరిపిల్లకాయల అధికారాలను, బెదరింపులను వుద్యోగులు భయపడకుండాచేయాలి. ఏలాటి అధికారంలేని దివానులు తొలగిపోవాలి. అన్నిటికన్నా ముఖ్యముగా రైతులనుఖమే తమ భాగ్యమని జమీందారు గుర్తించి, కృష్ణపక్ష చంద్రునివలె క్షీణించిపోయిన ప్రజానురాగం పొందటానికి ప్రయత్నించాలి. ఇందుకు నౌకర్లలో కూడా ఏ బాధ్యత లేదు. ప్రతిపల్లెకు స్వయంగాపోయి తనిఖీ చేసి రైతులతో సంప్రతించి వారి అవసరాలను గుర్తించాలి. రైతుల్లో చీలికలు కలుగజేసి పరిపాలనచేయాలనే దృక్పథం పూర్తిగా విడనాడవలె. ఏ అయిదేండ్లో, పదేండ్లో ప్రణాళిక నొకదానిని తయారుచేసి ఆవిధంగా పని ప్రారంభించాలి. ఎస్టేటుకు ప్రతిసంవత్సరం ఆదాయమెంతో తమ భోగలాలసాలకు ఎంత వినియోగబడుచున్నదో, రైతుల సౌకర్యాలకోసరం యెంత అభివృద్ధిపడుచున్నదో, ఆదాయవ్యయ పట్టికలను ప్రకటించి ప్రజల అనురాగాన్ని పొందజూడాలె. రైతుల సలహాకమిటీ నొకదానిని యేర్పాటుచేసి వారి సలహాలను, అవసరాలను గమనించుచుండాలి. రహస్యంగా పనిచేయడానికి వీలులేదు. ప్రజల డబ్బు యేవిధంగా వ్యయపరుపబడు చున్నదో ప్రజలకు తెలుపవలసిన వారిని తృప్తిపరచవలసిన బాధ్యత తమయందున్నదని జ్ఞాపకముంచుకోవాలి. లేకపోతే యిదంతా కాంగ్రెసు ప్రభుత్వం వచ్చినాక కళ్లనీళ్లు తుడిచే ప్రయత్నాలు తప్ప యింకేమి కాదంటే సత్యదూరం కానేరదు.— ఒకరైతు

## వెంకటగిరి ఎస్టేటువారి కొత్త ఏర్పాట్లు

ఈసంవత్సరంలో యితోధికపనుల కోసరం లక్షరూపాయలు ప్రత్యేకించబడినవి. అంటేగ్రామం 1 కి రు 125 లన్నమాట. అహో! ఎంత మొత్తం.

ప్రస్తుతం ఎస్టేటు సర్వీసులోవుండు మద్రాసు ప్రభుత్వరిటైర్డు చీఫ్ యింజనీరు మి॥ ఎ. వి. రామలింగ అయ్యరు ఎస్టేటుకు యింజనీరుంగు సలహాదారుగా ఉండెదరట; వీరికిపనేది!

కోఆపరేటివ్ డిప్యూటిరిజిస్ట్రారు కె. రంగస్వామినాయుడుగారు మూడు సంవత్సరములు ఎస్టేటులో ఉద్యోగిగ వుండుటకు ప్రభుత్వమువారంగీకరించిరి. వీరు అభివృద్ధిశాఖామంత్రులుగా నుండెదరట.

ఎస్టేటులో ల్యాండుమార్టిగేజిబ్యాంకు స్థాపించడం ప్రతిగ్రామములో కోఆపరేటివ్ సొసైటీ యేర్పాటు చేయడం వ్యవసాయక సౌకర్యాలు కలిగించడం, ఈభూలోకస్వర్గాలన్నీ కల్గిస్తారట. అసలుకిస్తుభారం, పరిపాలనాచండాలం, అదవులక్వారం యివితొలగిలేకదా?

## టీచర్లరక్తం త్రాగే గ్రాంటుస్కూళ్ల మేనేజర్లు.

గ్రాంటుస్కూళ్లలో టీచర్లపడుబాధలు వర్ణనాతీతము. వీళ్లకిచ్చేజీతము ఒకటి, యిచ్చినట్టు చేవ్రాలు పెట్టించుకొనేది ఒకటి. ఈతక్కువ మొత్తాలన్నా గ్రాంటుచెక్కులు తీసుకున్నపాటు సరిగ్గా యిస్తారంటేనా డబ్బు యివ్వబోయ్యేటప్పుడు కటకట కండ్లనీరుకారుతుంది. నెల్లూరు టౌనులో ఒకమేనేజరు టీచర్లు జీతంయిచ్చినట్టు అక్విటెన్సు రోలులో చేవ్రాలు పెట్టించుకొని డబ్బుయివ్వక టగాయించ మొదలెట్టారు. ఆ యువకటీచరు గట్టిగా అడగడం మొదలెట్టేటప్పటికి యిరువురికి ముష్టియుద్ధం జరగడం దెబ్బలకు డాక్టర్లదగ్గర సర్టిఫికేటులు కూడా తీసుకోవడం జరిగింది. టీచర్లకు మేనేజర్లు సక్రమంగా జీతములు యిచ్చునటుల ప్రభుత్వంవారు తగు కట్టుబాటులు చేయుట ఆవశ్యకము.

—సారథి.

## నెల్లూరు బజారులో

| | | |
|---|---|---|
| బంగారు సవర 1-కి రు | | 22-0-6 |
| వెండి తు 1-కి | | 0-8-6 |

వరిధాన్యం.

| | | |
|---|---|---|
| మొలగొలుకులు పాతవి | పు 1కి | 62-8-0<br>62-0-0 |
| ,, కొత్తవి | ,, | 61-8-0<br>62-0-0 |
| కేసరి | ,, | 45-0-0 |
| ఈశ్వరగోర | ,, | 42-0-0 |

కాయధాన్యం.

| | | |
|---|---|---|
| రాగులు | పు 1-కి | 56-0-0 |
| జొన్నలు | ,, | 70-0-0 |
| ఉలవలు | కూము 1-కి | 8-8-0<br>8-12-0 |
| పచ్చపెసలు | కూము 1-కి | 6-8-0 |
| నల్లపెసలు | ,, | 7-0-0 |


**Ellore Films Ltd., Ellore.**

అపూర్వ కళాధిక్యాన్ని కల్గించే

నూత్న ఫిలిం.

**వెంకటేశ్వర మహాత్మ్యము**

ఆకరు

తెలుగుదేశంలో సానదీరిన రత్నాలు.

కవి

శాంత్ర సుబ్రహ్మణ్యంగారు.

డైరెక్టరు:—

పి. పుల్లయ్య

బి. ఎ.

షూటింగు— కలకత్తాలో జరుగ నున్నది.

ఏలూరు ఫిలిమ్సు లిమిటెడ్, ఏలూరు.

## ఇందుకూరుపేట పోస్టుమేన్

ఇందుకూరుపేట బిలేటి పోస్టుమేన్ సరిగా పల్లెల్లోకి రావడంలేదు. మూడువారాల పత్రికలు ఒకమాటు తెచ్చియిచ్చినాడు.


మాగంటి వెంకురెడ్డి.

పల్లెల్లో పోస్టుజవానులు సరిగా టపాలు అందించేయడం లేదు. ఇందుకూరుపేట పోస్టుమాస్టరు గూర్చి యితరవాట్లుగూడ కంప్లెయింటులు గన్నవి. టపాలు అయితేను తీసుకపోవడం సరిగా పోవడం లేదని తెలుస్తున్నది. పోస్టల్ డిపార్టుమెంటువారు వెంటనే విచారించవలెను.

జ. రై. సం.

జమీన్ రైతు

23—7—37.




## కర్తవ్యం.

ఆరు రాష్ట్రాల్లో కాంగ్రెసు మంత్రులు ప్రవేసిస్తుండగానే ముందు రాచకీయ ఖైదీల విడుదల, పత్రికలపై నిషేధాజ్ఞ యివి కావింపబడుచున్నవి.

మన మంత్రి రాజగోపాలాచారిగారు మలబారులో 144 సె. ఉల్లంఘించిన సోషలిస్టు నాయకుడు మెహరాలీ గారిని విడుదలచేసిరి. నేడో రేపో కొత్త పట్నపు ఖైదీల విషయం ప్రస్తావనకు రావచ్చును. సంయుక్త రాష్ట్రమంత్రి గోవిందవల్లభ పంతుగారు చార్జిపుచ్చుకుంటుండగానే రాజకీయ ఖైదీల విడిపించుట, పత్రికల పైనను, ఇతర సంఘముల పైనను, ఉన్న నిషేధాజ్ఞల తొలగించుట, జామీను సెక్షనులపై తీసుకొన్న పూచీ ఖత్తుల రద్దుజేయుట జరిగినవి. ఇతర రాష్ట్రాల్లోకూడా తీవ్ర సంచలనం కలిగి ముఖ్యప్రశ్నల గూర్చి ఆలోచించుచున్నారు.

కాంగ్రెసు మంత్రులతోకూడా పరుగెత్తాలని ఇతరరాష్ట్ర మంత్రులుగూడా ప్రయత్నిస్తున్నారు. పంజాబు మంత్రి సరిహద్దుగాంధి అబ్దుల్ గఫూర్ ఖాన్ గారిపై నిషేధాజ్ఞను తొలగించి తనరాష్ట్రంలో పాదంబెట్టొచ్చునంటున్నాడు. కాంగ్రెసువారు చేసినా ఇతర్లుచేసినా దేశహిత కార్యోన్ముఖులైనందుకు అందర్ని అభినందించాలె. కాని కాంగ్రెసేతరమంత్రులు చేయు సత్కార్యాలు గూడా కాంగ్రెసు లెక్కకే జమపడితీరాలె. నిన్న మొన్న ఈనిషేధాజ్ఞల సనుర్తి చిన యీ పంజాబుమంత్రి నేడు కాంగ్రెసు కార్యక్రమాన్ని అనుకరిస్తున్నాడంటే ... కాంగ్రెసుప్రభావం కాదని ఏ అనాలోచిత పరుడున్నా అనజాలడు.

మన మద్రాసుమంత్రులు ప్రస్తుతం బడ్జెటునిర్మాణంలో నిమగ్నులు కావలసియుంటారు. ఆరునెల్లబడ్జెటు యింతకుముందే గవర్నరుగారు తన అధికారంతో నిర్ణయించుకొన్నాడు. తక్కిన ఆరుమాసాలబడ్జెటు మాత్రమే మనవారు నిర్ణయించాలె.

ఇది పూర్తి అయినవెంటనే ప్రపంచాన్ని గగ్గోలుపరచే రైతుప్రశ్నకు అవకాశం యివ్వాలె. రైతు యిక్కట్టులు పలుముఖాలనున్నవి. శిస్తులు, ఋణములు, అడవులు, జమీందారులు, మొదలగు భారాలచే అణగిపోతున్నారు. కావున ఒక్కొక్కప్రశ్నను సమగ్రంగా విమర్శించి వెంటనే నివారణోపాయానికి గడంగాలె. వర్షాగమనానికి ఎదురుజూచే చాతకాలవలె రైతులు తలలెత్తి తమబాధానివారణ తరుణాన్ని నిక్కిచూస్తున్నారు; ధ్యానిస్తున్నారు.

ఆంధ్రరైతుదండు 1500 మైళ్లు కాలినడకను బైలుదేరి మద్రాసుమంత్రుల దర్శించబోతున్నది. పల్లెటూరి రైతుల బాధలన్నీ వారి కన్నీటిబొట్టులలో నేకరించి కాంగ్రెసు మంత్రులకు సమర్పించబోవుచున్నది. పల్లెటూళ్ల హృదయాల్లో కాంగ్రెసు హత్తుకోవాలంటే పల్లెటూళ్ల కార్యక్రమాన్ని రైతులకు సంతృప్తికరంగా పరిష్కరించాలె. అప్పుడుగాని నిజమైన కాంగ్రెసుహృదయం లోకానికి వెల్లడికాజాలదు. ఈవిషయమును వెంటనే కాంగ్రెసునాయకులు గమనింతురుగాక.

## వెంకటగిరి గర్భగుడి రహస్యాలు

కొత్తపాలనలో చైతన్యంలేదని ఎవరన్నా అంటే చెకడా లెగరడిస్తాం. మాకు కావాలంటే సాదృశ్యంచూపగలము యిదుగో:—

మాకొత్తపాలన ఖజానా తనిఖీకి ఒక గుమాస్తాను నియమించింది. ఆ తనిఖీలో కొన్నిలొసుగులు బైటబడ్డాయి:—

ఒక రు 800 లపద్దు హుజూర్ ఆఫీసుకు పంపబడినట్లు లెక్క చెప్తుంది. హుజూర్ నడిగితే "ఆ పద్దు అప్పుడే జమకట్టి రశీదుపొందా"నంటుంది. తిరుగా ఖజానానడిగితే చిట్టాలు ముందేసి "చూచుకోండి నాలెక్కలో జమగాని, నాదబ్బులో నిల్వగాని ఉందేమో" నంటుంది. ఈఖజానాకు ఆహుజూరుకు 1600 అంగుళాలు పొడవుంది.

ఈమధ్య రెండుమాసాలనాడు ఒకదేవతా చిత్రం జరిగింది. ఆహుజూరుఆఫీసులో యీ రు 800 ల రశీదుండే గుమాస్తా సిద్ధగారి వెంకటరంగంగారి రికార్డు బీరువామాత్రం అకస్మాత్తుగా, అకారణంగా, తగులబడిపోయింది. కాని ఖర్మవశాత్తు ఆ రు 800 ల రశీదు భస్మంగాక ఖజాంజీ బల్లాకుల సుబ్బరామయ్య రాజబంధువుగారి చేవ్రాలుతో అట్లే జీవించియుంది. ఆ గుమాస్తా వెంకటరంగం మారాజాగారి మాదిరి బలే అనుమానపు మనిషి; తన్నే తాను నమ్మలేడు. అందువల్ల యీ రు 800 ల రశీదును నమ్మి ఆఫీసులో పెట్టలేక తన యింటివద్ద భద్రపరచిన దూరాల్లోచనుడు. ఓయి సర్వభక్షకుడైన అగ్నిదేముడా! ఈలాంటి గుమాస్తాలను క్షమించడం నీకు తగనిపనియుమా!

మును ... ఖజానాలో ... దివానంలేని పద్దులు రు 16000 ల దాకా తేలక ... గుమాస్తాలు. కర్నాటక ప్రభుత్వంలో యీలాంటి వింతలు అనాదిగా జరుగుచున్నవేనంటారు పరిశీల్లకారులు. ఇనుపపెట్టెల్లోవుండే విలువగల కాగితాలే ప్రతి గ్రామపు ... కొరవడుచున్నప్పుడు యీలాంటి చిత్రాలు లెక్కేమున్నదయాకు ఆ పరిశీల్లకారులు.

## రాజాజీ!

పోలీసువారు పక్షపాతంతో వెంకటగిరి డివిజన్లో బాధలనుభవించే రైతులకద్దున్న కుప్పాకులన్నీ పీక్కున్నారు. రైతుల్ను బాధ పెట్టే జమీన్దారువద్దనుండే కుప్పాకులన్నీ అట్టే ఉంచారు. న్యాయంగా పీక్కుంటే యిరువురవద్దనుండే కుప్పాకులన్నీ పీక్కోవాలె; లేదా రెండుపక్షాలవారికి ఉంచనైనా ఉంచాలె. అలాచేయలేదు పోలీసువారు.

క్రూరమృగములబాధ మాకు విపరీతంగా ఉంది. ఒక చిఱుతపులి రెండు మూడు మాసాలుగా మా పశువుల తింటుంటే మనుష్యుల భయపెడుతుంటుంటే దిక్కులేదు. అడవిపందులతో మా పంటలన్నీ నాశనమౌతున్నాయి.

స్వామీ! మాకుపాకి లైసన్సుల మాకు దయచేయించ ప్రార్థిస్తున్నాము—

—వెంకటగిరి రైతులు.

తెంగుటూరు కోవిళ్లు, రామేశ్వరపు మటుమాయాలు జరిగింది యీశతాబ్దంలోనేకదా అని గూడా అంటారు.

ఈలాంటి అబండాలంతా ఏదో మంత్రశక్తి వల్ల జరుగుచున్నవేగాని మానవమాత్రులు చేసే తప్పులుకావని రాజబంధువుల్లో అనుకుంటారు.

ఇవి బజార్లోని వదంతులు. నమ్మదానికిలేదు; వదలిడానికికాదు. ఎస్టేటువారు యీవిషయాల గూర్చి సరియైన ప్రకటనచేసి నిందితులపై చర్య యిచ్చుకోవడం అవసరం. తెలివ్యంతా పేదప్రజల నల్లాపించి వసూలుచేసే అభివృద్ధికరమైన నీటిపన్నులుగూడా చేయకుం డాపద్యి ... గానికి కూడ పెట్టిందేగదా ఉదాసీనంచాదేమ. నిజం రైతపెడితే యితర్లుకూడా భయంగా ఉంటుంది.

—పెదకర్త.

## ఎం. యన్. రాయిగారి జీవిత సంగ్రహము

6 అడుగుల 2 అం॥ పొడుగు, బలిష్ఠమైన శరీరము, విశాలమైన నుదురు, కాన్తులు నీన యుండు కన్నులతోను కలిగియుండిన గుర్తు లింకను మాయని ముఖవర్చస్సు రాయిగారిని చూపరులకు దర్శింపజేస్తున్నవి. అసామాన్య ప్రజ్ఞాశాలియనియు, ఎట్టి కష్టములకైన జంకని ధీరుడనియు చెప్పకయే చెప్పుచున్నవి.

18 వ యేటనే వెంగాలు విప్లవోద్యమమును తగుల్కొన్నందున పోలీసువారి దృష్టిలో తక్కువ కష్టము లనుభవించి కారాగృహ శిక్షకూడ ప్రాప్తమయ్యెను. 1914 లో ఇండియాదేశానికి స్వాతంత్ర్యము సంపాదించవలెనంటే జర్మనిదేశపు సహాయమును అపేక్షించుట అవసరమని తలచి రాయిగారు జావా, జపాను, చీనాదేశములను రహస్యముగ తిప్పియురోపు వెళ్లి ప్రయత్నము పొసగనందువల్ల అమెరికాకుపోయి అప్పటికే అచ్చట ప్రవాసము చేయుచున్న దేశభక్తుడైన లాలాలజపతిరాయిగారితో హిందూ స్వాతంత్ర్యము గురించి ప్రచారము గావించుచుండెను.

అమెరికాలో పాటకప్రజలు వీరి యుపన్యాసములను శ్రద్ధతో వినిరి. ప్రపంచమందలి కార్మికు లందరు ఏకమైనగాని కార్మికవర్గమునకు మోక్షము లేదను మాత్రము అమెరికాయందే రాయిగారికి చక్కగా స్ఫురించినది.

ఫిలిప్పైను దీవులు మెక్సికో దేశములలో స్వాతంత్ర్యోద్యమములందు విశేషముగ పాటు పడిరి.

స్పెయినుయందు రాయిగారు కమ్యూనిస్టు పార్టీని ప్రారంభించిరి.

మాస్కోయందు మూడవ ఇంటర్ నేషనల్ సంఘస్థాపకులలో లెనిన్ గారికి వీరు చాల సహాయపడిరి.

తూర్పు టర్కీస్థాన్ మొదలగు ప్రాచ్యదేశముల పరిస్థితులను గమనించుటకై వీరు ప్రత్యేకముగ నియమింపబడిరి.

పొలిట్ బ్యూరోయందు వీరు సభ్యులై రష్యా రాజకీయములందు చాల ప్రాముఖ్యతను వహించిరి. ఇతర ప్రాచ్యదేశములయొక్క వ్యవహారములను పరిశీలించు కార్యదర్శిగా రష్యా ప్రభుత్వముచే నియోజింపబడిరి.

1925 వ సంవత్సరమున చీనా కమ్యూనిస్టుపార్టీ ట్రాట్స్కీ సిద్ధాంతములను అనుసరించుచు చీనా జాతీయఉద్యమమునందు పాల్గొనుటకు నిరాకరించి ఒంటరిగా పనిచేయుచుండిరి. రాయిగారు అచ్చటికిపోయినపిమ్మట ఈపద్ధతిని మార్పించి చీనా జాతీయసంస్థయగు "కొమిన్ టాంగు" సంఘమునందు ఈపార్టీ సభ్యులందరు చేరునట్లు చేసి కమ్యూనిస్టుపార్టీ బలమును శీఘ్రముగా వృద్ధియగునట్లు చేయగల్గెను. మాస్కోనుండి ఈ పార్టీకి సలహాదారుగా రాయిగారు పంపబడుటచే 8 మాసములు చీనాయందేయుండి విరోధి సామ్రాజ్యవాదుల చేతులలోని కీలుబొమ్మలగు నైనా చీనానాయకులను ఓడించగల్గిన పరిస్థితులను కలుగజేసెను. కొన్ని అపోహలవలన చీనా జాతీయప్రభుత్వ నాయకులు కమ్యూనిస్టులను, కార్మికులను చంపమొదలిడగా రాయిగారికి విసుగుపుట్టి మాస్కోకు పోయిరి.

జర్మనీలో 1928 లో ఉన్నపుడిరి.

నాటికి రాయిగారికిని రష్యానియంత స్టాలిన్ కును కేవల సిద్ధాంతము పొరపొచ్చెములచేత రష్యాను వదలి హిందూదేశమునకువచ్చిరి. సంయుక్తరాష్ట్రములలో కర్షకుల సంఘస్థాపనకై పనిచేసెను. 1931 లో ఇండియా ప్రభుత్వము వీరిని బొంబాయిలో అరెస్టుచేసి 1924 లో వారిపై మోపబడిన రాజద్రోహపు నేరమునకు విచారించి 12 సం॥లు శిక్ష విధించిరి. అపీలులో 6 సం॥లకు తగ్గింపబడెను. 1936 లో జైలుకమ్ములనుండి విడిబడెను.

విడుదల అయినవెంటనే అఖిలభారత కాంగ్రెసు సంఘమునకు సభ్యులుగ యెన్నుకొనబడి హిందూదేశ స్వాతంత్ర్య పోరాటమునందు ప్రథమ పంక్తిలోని సేనానాయకులలో నొకరుగ నేర్పడిరి.

మార్క్సిస్టు సిద్ధాంతములను గురించి, హిందూదేశ పోరాటము గురించి కొన్ని గొప్ప గ్రంథములను వ్రాసియున్నారు.

—వెన్నెలకంటి రాఘవయ్య




## ఎం. ఎన్. రాయి ప్రోగ్రాం

| | | |
|---|---|---|
| 31 తేది | సా॥ 6 గం॥ | మున్సిపల్ అడ్రసు |
| „ | „ 7 | నెల్లూరు పౌరసభ |
| 1 తేది | ఉ॥ 8 గం॥ | మైపాడులో కూలీలసభ |
| „ | „ 10 గం॥ | నెల్లూరులో ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ కూలీల మహాసభ |
| „ | సా॥ 2-3 | వరకు నెల్లూరులో కాంగ్రెసు సేవకులతోను ఇతర యువకులతోను సంభాషణ |
| „ | „ 7-8 | కావలి బహిరంగసభ |

వెన్నెలకంటి రాఘవయ్య

## బొంబాయి అసెంబ్లీలో వందేమాతరం గీతం

21 తేది బొంబాయి అసెంబ్లీకి జి. వి. మావలంకరుగారు ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి. మావలంకరుగారు అధ్యక్షస్థానము నలంకరించిన వెంటనే "వందేమాతరం" గీతము పాడించిరి. సభ్యులందరు లేచి నిలబడిరి. గ్యాలరీలలోని ప్రేక్షకులు సహితము నిలబడి జాతీయగీతమును పాడిరి.

## బెజవాడ ఆంధ్రసభలు.

24, 25, 26 తేదులలో బెజవాడయందు క్రింది సభలు జరుగును.

(1) మూడవ ఆంధ్రదేశ గోసంరక్షణ మహాసభ.

(2) రెండవ ఆంధ్రదేశ సేవాకూటము.

(3) ప్రథమ ఆంధ్రదేశ నిరుద్యోగ నివారణ సభ.

(5) ప్రథమ ఆంధ్రదేశ శంకర మహాసభ.

## గా॥ గోపాలురెడ్డిగారు 31 తేది నెల్లూరువత్తురు.

గా॥ బెజవాడ గోపాలురెడ్డిగారు 31 తేదీన నెల్లూరునకు వత్తురని తెలియుచున్నది.

## కనిగిరి పంచాయతీకోర్టు ఎన్నికలు.

మాలాసాహెబు పార్టీవారు 9 మందిన్ని, బి. యం. కె. రెడ్డిగారిపక్షాన 11 మంది పోటీ చేశారు. రెడ్డిగారిపక్షానికి పూర్తిగా శృంగభంగమైంది. గెలిచినవారిని అభినందించుటకు 18 తేది మైదా సుబ్బరామయ్యశెట్టిగారి అధ్యక్షతన సభ జరిగెను.

—కనిగిరి విలేఖరి.

## కనిగిరిసభలు వాయిదాపడ్డవి.

మంత్రుల, శాసనసభ్యుల పర్యటనలకు కనిగిరిలో జరుగనున్న కందుకూరు డివిజన్ రైతులసభ వాయిదాపడింది. తేదీ ముందు తెలుపుతామని ఆహ్వానసంఘంవారు వ్రాస్తున్నారు.

## నెల్లూరు మునిసిపల్ ఎన్నికలు.

కాంగ్రెసుపక్షమున నిలుపదలచిన అభ్యర్థులు ఎన్నికలకమిటీకి అప్లికేషను పెట్టుకొనుటకు [illegible] తేదివరకు గడువు యియ్యబడెను.

## హరిజన పత్రికకు నేతతో చేయబడిన కాగితాలు

ఈనెల 17 తేదీన వెలువడిన హరిజనపత్రిక ఇండియాలో సంయుక్తరాష్ట్రములలో కల్పి అను పట్టణమున చేతితో తయారు చేయబడిన కాగితములపైన ముద్రింపబడెను.

జిల్లాబోర్డు మునిసిపాలిటీల సభ్యులకు లోకల్ బోర్డ్సు, మునిసిపాలిటీల ఆక్టులను సప్లయిచేయ వలెననియు, ఆసభ్యుల కాలపరిమితి ముగింపు అప్పుడు ఆపుస్తకములను వారివద్దనుండి వాపసుచేయ వలెననియు కాంగ్రెసు ప్రభుత్వమొక ఉత్తర్వు గావించెను.

దేవసాగర్ వద్ద క్రిష్ణానదిమీద హైదరాబాదు ప్రభుత్వంవారు ఒకవంతెనను కట్టించుచున్నారు. ఇందువలన బళ్లారికిని, బొంబాయి, హైదరాబాదు దక్షిణప్రదేశములు కలుపబడుతవి. రు 11 లక్షలు శాంక్షను చేయబడింది.

ఒరిస్సారాష్ట్రి కాంగ్రెసుమంత్రివర్గంలో ఒక ముస్లిము మంత్రిని నియమించుటకు గవర్నరు తన ప్రత్యేక అధికారాలను వినియోగించవలెనని కొన్ని ముస్లిం సంఘములు విన్నవించుకొనగా గవర్నరుగారు వీలుకాదనిరి.

## నెల్లూరు ఉత్తరబోర్డుకు నామినేషన్.

మిస్. బుల్లమ్మకొలసాని నిరాకరించిన నామినేటెడ్ స్థానమునకు వెన్నెలగారిని రెడ్డినాయుడు మంత్రివర్గం అస్తమించ పోతూపోతూ నామినేటుచేసి పోయింది.

[illegible]

## రైతు దండు

12 వ జూలై 1 వ కాలం తరువాత.

దక్షిణ విశాఖపట్నం జిల్లాలో ఘనస్వాగతము.

15 తేదీ ఉదయం విజయనగరం విడిచినారు. కి. రంగాచారిగారు యాత్రికులను సత్కరించిరి. పాదయాత్రము రి—30 లకు కెల్లిమర్ల దండు చేరెను. కెల్లిమర్ల ఫ్యాక్టరుమిల్లు పనివారల బహిరంగసభ ఏర్పరుపబడెను. దిః విః జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులును కెల్లిమర్ల పనివారల సంఘ కార్యదర్శులును పి. వెంకటరావుగారు దళనాయకులను ఉపన్యాసకులను సభ్యుల కెరుకపరచిరి. పిమ్మట కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు అశ్వినీకుమార్ దత్తుగారలు వివిధవిషయములపై యుపన్యసించిరి. శ్రీయుత గౌతులచ్చన్నగారు సంధిరముగ కార్మికులకు సుబోధకముగ కార్మికకర్షక సమస్యలపై చాలవరకు ఉపన్యసించిరి.

రాత్రి విశ్రాంతికి విజయనగరం వచ్చియుండిరి.

తే 16-7-37 ది ఉదయం విజయనగరంలో బయలుదేరి ధర్మపురి, చింతలవలస, నెలయ్యమ్మ స్మరకముమీదుగా పాదయాత్రయుకు తగరపువలస రైతుదండు యాత్రికులు నగర సంకీర్తనలతో చేరినారు.

చిట్టివలస జనపనారమిల్లు కార్మికసంఘ ఆఫీసు వద్ద బహిరంగసభ జరిగెను. అత్యుత్సాహముతో అధికసంఖ్యాకులు సభకు హాజరైరి. శ్రీయుతులు గౌతులచ్చన్న, కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి దత్తుగారలు వివిధవిషయములపై విపులముగ నుపన్యసించిరి.

* * *

### చీకట్లపల్లి తాలూకా

ఈ తాలూకాలో గతవారము కోటాల శిఖము ఆంధ్రరాష్ట్ర రైతురక్షణ సంఘమువారిచే యాత్ర జయప్రదముగా సాగింపబడినది. గ్రామవారిగా గ్రామసంఘములు నెలకొల్పుటకుగాను శ్రీయుతులు దుక్కా సూర్యనారాయణరెడ్డిగారు (జిల్లారైతుసంఘ కార్యదర్శి) మల్లిశెట్టి కృష్ణమూర్తిగారు, కలసి నాపడాప్రాంతములలో ప్రచారముచేసిరి. — స్వ. వి.

## బెంగాలు జమీందారుల ప్రతిఘటన.

బెంగాలులో జమీందారులు తమ హక్కులను కాపాడుకొనుటకై యీవారమున రహస్యసమావేశము జరిపిరని తెలియుచున్నది. జమీందారీలు రద్దుకావలెనను కోరిక అధికమగు కొలది యీ జమీందారులుకూడ తాము స్థిరముగనుండుటకు ప్రతిఘటించుటకు సమాలోచనలు గావించుచున్నారు.

### గవర్నమెంటు నౌకరులకు ఖద్దరు యూనిఫారములు

ఇకమీదట నౌకరులకు ప్రభుత్వమువారిచే సప్లయిచేయబడు యూనిఫారములన్నియు ఖద్దరువి గానే యుండవలెనని ప్రాంటియర్ అసెంబ్లీ సభ్యుడు యల్. ఖడ్ జురాయ్ గారొకతీర్మానము పంపియున్నారు.

## కాంగ్రెసు మంత్రివర్గ నిర్మాణ దినోత్సవము.

అగష్టు 1 వ తేదీన పతాకోత్సవములు జరుపవలెను.

కాంగ్రెసుఅధ్యక్షుని ప్రకటన.

కాంగ్రెసు మంత్రివర్గములు యేర్పడినందులకు సంస్మరించుటకై లోకమాన్యతిలకు అస్తమించిన అగష్టు 1 వ తేదీన దేశమంతటను సభలు పతాకోత్సవములు జరుపవలెననియు, కాంగ్రెసు మంత్రులకు ఆశీస్సులను పంపవలెననియు, స్వాతంత్ర్యమును సంపాదించుటకు అకుంఠిత మరల ప్రతిజ్ఞలు గావింపవలెననియు, దుర్భరదారిద్ర్యపిశాచమును రూపుమాపుటకు కంకణము గట్టుకొనవలెననియు, జవహరిలాలుగారు ప్రకటించిరి.

పోలీసుఉద్యోగియులు భారతదేశప్రజల క్షేమమును విచారింపవలెననియు, పరాయి దేశమునుండి వచ్చిన యాజమానులవలె ప్రవర్తింపరాదనియు, ప్రజలతో కలసి మెలసియుండవలెననియు, కోరిరి.

### 24 గంటలలో 32 అం॥ వర్షము

దుంగర్పూరు సంస్థానములో పరంతిక్ గ్రామముదగ్గర 24 గంటలలో 32 అంగుళములవాన కురిసెను. వందలకొలది యిండ్లు వాశనమాయెను. మొత్తముమీద 2 లక్షలు నష్టమైనట్లు అంచనా వేయబడుచున్నది.

## నెల్లూరు జిల్లాబోర్డు హైస్కూళ్లలో పరీక్షా ఫలితములు.

కావలిస్కూలులో 25 మందికి 20 మందియు కనిగిరిలో 17 మందికి 10 మందియు, బుచ్చిలో 16 మందికి 14 గురును, కూడూరులో 29 మందికి 15 మందియు, కందుకూరులో 17 మందికి 6 గురును, సూళ్లూరుపేటలో 18 మందికి 6 గురును ప్యాసుఅయిరి. కావలి హైస్కూలు జిల్లా కంతటికే గాక ఆంధ్రదేశానికంతా అగ్రస్థానము లభించింది. —వి. వి. యస్.


గ్యారంటీ గ్యారంటీ

సంగీత పాఠకులు

డ్రామా యాక్టర్లు సేవింపదగిన

గంధర్వ కిన్నర స్వరామృతం

గానకళ నభివృద్ధికి దెచ్చుటయందీమందు అమృతతుల్యం, అశిత కల్పతరువు. మృదుమధుర స్వరగాత్రసంధాయిని బొంగురుగొంతుక కలవారి పాలిటి కల్పనమై ఆశ్చర్యకరమగు కోకిలస్వరమును గూర్చుటయందు దీనికిదియేసాటి. వేరేల ఇదివాడిచూచి ధన్యులగుడు. గుణము లేదని ఋజువుపరచిన డబ్బు వాపసు చేయబడును. 15 దినములకు సరిపడు డబ్బా 1-కి రు 2—0—0.

(పోస్టేజి ప్రత్యేకం)

శ్రీవాణి అండ్ కో, అల్లీపురం, వాల్తేరు ఆర్. యస్.



Complimentary Tickets are entirly Suspended for this Picture. 27-7-37 Tuesday.




**SUCCESSFUL 2ND WEEK.**

Man's injustice to Woman

Brings revolting revenge from her.

*See this in*

**Prabhat's Immortal Achievement**

# AMAR-JYOTI.

Durgabai Khote, Shanta Apte, Vasanti, Chandra Mohan etc.

This is the only Indian Picture which was sent for International Exhibition at Venice in 1936

యీఫిలిముకు కాంప్లిమెంటరీ టిక్కెట్లు ఎంతమాత్రము చెల్లబడవు.

రమ్యమైన రెండవవారము.

27-7-37 మంగళవారం మొదలు

అమరజ్యోతికి భారతీయుల సన్మానము.

బెంగాల్ గవర్నరగు సర్ జాన్ ఆండర్ సన్ గారు వారిపతినరి, అమరజ్యోతిని, కలకత్తానగరమందు చూచిఆనందపరవశులై బంగారుపతక మొసంగిరి.

ఒకపురుషుడు యొకస్త్రీకి చేసిన అన్యాయమునకు ఆమె సాహసించి యెట్లు పగ సాధించ బ్రయత్నించునో మన

నెల్లూరు కొత్తహాలులో ప్రభాత్ వారి నూతనటాకీ

బొంబాయి 52 వారాలు, కలకత్తాలో 22, మద్రాసు 6, కాకినాడలో 4, తెనాలిలో 3, గుంటూరులో 3, రాజమండ్రిలో 3, కోయంబత్తూరులో 3 వారాలు ప్రదర్శింపబడి మెప్పుబడసిన

అమర్ జ్యోతి

దుర్గాబాయికోటి, శాంత ఆప్టే, వసంతి, చంద్రమోహన్.

1936 సంగరం వెన్నిస్‌నగరమునందు జరిగిన ఇంటర్ నేషనల్ ఎగ్జిబిషన్‌కు పంపిన హిందూదేశపుటాకీ ఇదిఒక్కటే! ప్రతిపట్టణములోను వేలకు వేలరూపాయలు ప్రతిసినిమాకును ఆదాయము తెచ్చుచున్నది యీ టాకీవజ్రమే! విజయదల 20 తేదీ యని తెలుసుకొని మీ డైరీలో ఆ దినమున చేయవలసిన ముఖ్యపనులలో యిదిఒకటిగా వ్రాసుకొనుడు!

# రైతుఢంకా

వి. కే. విశ్వనాథంగారు.

మ్రోగాలి మ్రోగాలి
మా రైతుఢంకా
అనుమానమే లేక
అలస్యమే లేక — మ్రో

మితవాదఘోరముల్
మంటగలియంగా
అతివాదపద్ధతుల్
ఆక్రమించంగా — మ్రో

నెహ్రూమాటలు వేగ
నెట్టివేయంగా
రక్తమాంసముపిండు
రాజులణగంగా — మ్రో

బక్కరైతుల బాధ
బాసిపోవంగా
రక్కసీంద్రెల్లరు
రాలిపోవంగా—
మ్రోగాలి, మ్రోగాలి
మా రైతుఢంకా.

---

## నర్సాపురం తాలూకా

### కాంగ్రెసు వర్కింగు కమిటీ మీటింగు

పాలకొల్లు 15-7-37:—

కాంగ్రెసు ఆఫీసులో సంఘాధ్యక్షులైన యం. రామంగారి అధ్యక్షత క్రింద 15 తేది సమావేశమై ఈ క్రింది తీర్మానములను ఆమోదించిరి.

(1) ఈ సంవత్సరపు తాలూకాలో భారత శాసనసభకు జై ఎలక్షను ప్రచారము కరపత్రముల ద్వారాను సభలద్వారాను సాగించి, కాంగ్రెసు అభ్యర్థికి విజయము చేకూర్చవలయునని తీర్మానించిరి.

(2) ఈ తాలూకాలో కాంగ్రెసు ప్రచారముచేసి 3000 మంది కాంగ్రెసు సభ్యులను చేర్పించవలయునని తీర్మానించిరి.

(3) మదరాసు ప్రభుత్వంచే బంధింపబడి ఎట్టి విచారణ లేకయే జైలునందుంచబడిన స్టేట్ ప్రిజనర్ కామ్రేడ్ అమీరు హైదరుఖాన్‌గారు మదరాసు రాష్ట్రమునుండి పంజాబులోని ముజఫర్‌గర్ సబ్ జైలులో నుంచబడి ఆరోగ్యం కోలుపోయి అమిత బాధ పడుచున్నందున ఎట్టి షరతులు లేకయే వారిని విడుదల చేయవలసినదిగా ప్రధానమంత్రిగారిని కోరిరి.

(4) కొత్తపట్టణపు ఆర్థిక రాజకీయ పాఠశాలను అక్రమసంఘమని నడమంత్రపు మంత్రులచే ఈయబడిన నిషేధపు ఆజ్ఞను రద్దుపరచి కొత్తపట్టణపు విద్యార్థులను వెంటనే విడుదలచేయవలయుననియు విద్యార్థులను దారుణముగా హింసించిన పోలీసు అధికారుల చర్యలను విచారించి చర్య తీసుకొనవలసినదని ప్రధానమంత్రిగారిని కోరిరి.

(5) ఈ రాష్ట్రములో స్వాతంత్ర్య పోరాటములో బంధించిన రాజకీయ ఖైదీలందరిని వెంటనే విడుదల గావించగలరనియు మంత్రివర్గము వారిని కోరిరి.

సి. రామారావు

---

## దివితాలూకా రైతుసంఘ సమావేశం.

18 తేది జరిగిన రైతుసమావేశమందు క్రింది తీర్మానాలు గావించబడెను.

(1) రైతుదండు కృష్ణాజిల్లాలో జయప్రదముగ సంచారముచేయుటకు అవసరమగు యేర్పాట్లు, ప్రచారము చేయవలెననిరి. (2) రైతుసంఘములు హెచ్చుగా బలపడునటుల చేయుట కొరకు ఉపసంఘము నియమింపబడెను. (3) ఆయకట్టు రైతుసమస్యల విషయమై ఒక ఉపసంఘము నియమింపబడెను. (4) ఎస్టేటుల్యాండాక్టు సవరణకై పనిచేయుట కొరకు ఉపసంఘము నియమింపబడెను. (5) కొక్కిలిగడ్డ గ్రామస్థుల మురుగు యిబ్బందినిగూర్చి విచారించుటకు ఆయకట్టు కమిటీవారి కధికారమిచ్చిరి.

గుత్తికొండ సత్యనారాయణ,
ప్రధానకార్యదర్శి.

---

## దక్షిణ విశాఖపట్నం జిల్లా రైతుసంఘ సమావేశము.

బొబ్బిలితాలూకా తెర్లాంలో తే 1-8-37 ది ఆదివారం దక్షిణ విశాఖపట్నంజిల్లా కార్యనిర్వాహకసంఘ సమావేశము యీ క్రింది విషయములు చర్చించుటనుగాను జరుగును గాన సంఘసభ్యులెల్లరు ఆనాటికి తప్పక విచ్చేయ గలందులకై కోరుచున్నాము.

(1) సంఘముతాలూకా ఆదాయవ్యయములు

(2) రైతుసంఘములు విరివిగా స్థాపించుటకు ఏర్పాటులు.

(3) యం. యస్. రాయ్‌గారి సంచారకార్యక్రమ నిర్ణయము.

(4) జిల్లాసంఘ కార్యాలయమునకు అవసరమగు ఏర్పాటులు నిర్ధారణాల్లు.

(5) రైతురక్షణ దినము యాత్రలలో నిర్వర్తించవలసిన కార్యక్రమం.

(6) సభ్యులచే ప్రతిపాదింపబడిన యితర విషయములు.

యన్. నరసింహమూర్తి,
ప్రధానకార్యదర్శి, తెర్లాం.

---

## ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభ గుంటూరు.

ఆగష్టు రెండవవారములో గుంటూరులో జరుగు ప్రథమాంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభకు రాష్ట్రములోని విద్యార్థిసంస్థలన్నియును కాలేజీలు, స్కూల్సు, ఓరియంటల్ కాలేజీలు విద్యార్థిసంఘము లేర్పరచుకొని రాష్ట్రసభకు ప్రతినిధుల నెన్నుకొని ఆగష్టు 1 వ తారీఖులోగా వారి పేర్లు ఆహ్వానసంఘ సెక్రటరీగారికి పంపవలెను. ప్రాతినిధ్యము 50 మంది విద్యార్థులకు ఒకరు. ప్రతినిధి రుసుము రు. 1—0—0.

ప్రతినిధులందరికి భోజనవసతులు యేర్పాటు చేయబడును.

యన్. నరసింహారావు,
ఆహ్వానసంఘ సెక్రటరీ
ఆంధ్రక్రిస్టియన్ కాలేజి, గుంటూరు.

---

నకలు మందుల చూచి మోసపోకుడు
40 సం॥లుగా ప్రఖ్యాతిజెందినది. కేవలను బాధానివారిణి.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.




తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారదోలును, పొట్ట పోగొట్టును, సెణుకుల ఛేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,
మద్రాసు, బొంబాయి, కలకత్తా.


---

నెలూరు పర్మనెంటు ఫండు, లిమిటెడ్.

యీఫండులో ఒక సంవత్సరము ఫర్మెనెంటు డిపాజిట్లు రు, 100/-లకు సంవత్సరం 1 కి రు. 4—0—0 లు వడ్డీ యిచ్చేమరల్పైన తీసుకొనెదరు. యితర వివరములు ఫండు ఆఫీసులో ఆఫీసువేళలలో తెలుసుకొనవచ్చును.

బి. ఆదిశేషయ్య,
సెక్రటరి.

---



నమ్మకమైన నగల వర్తకులు
గుండాల వెంకటసుబ్బారెడ్డిగారు
చిన్న బజారు, నెల్లూరు.

బంగారు వెండినగలు విక్రయమునకు సిద్ధముగనున్నవి. లేనివి ఆర్డరు ప్రకారం తయారుచేసి యివ్వబడును. విలువగల కెంపులతో నగలు తయారుచేసియివ్వబడును.

---

సమస్త గ్రంథములు

సంస్కృతము (నాగరి, తెలుగు)
ఆంధ్రము-హిందీ-ఇంగ్లీషు
భాషలలోను,

కాలేజి స్కూలు టెక్స్టుబుక్కులును,
అన్నివిధములైన స్టేషనరీ వస్తువులును,
చౌకధరలకు మాయొద్ద దొరకును.

—విద్యార్థులకు మంచి అవకాశము.

నాథం & మూర్తి
బుక్ సెల్లర్సు ట్రంకురోడ్డు.
నెల్లూరు.

# మా రెడ్డిగారు-

—నాట్యకళా ప్రపూర్ణ టి. రాఘవాచారిగారు

పర్వతనేని రామచంద్రారెడ్డిగారి అస్తమయంతో ఆంధ్రనాటకాకాశంనుండి తేజస్వంతమైన ఒక నక్షత్రం రాలి క్రిందపడిపోయింది. రామచంద్రారెడ్డిగారిని "రెడ్డిగారు" అని అభిమానంగా నేను పిలుచుకుంటే వారు. రెడ్డిగారి గాత్రం నిండైనది. శ్రుతి శుద్ధంగా వుండేది. వారిపాట శ్రోతల హృదయాలను తాకేది. వారిమూర్తి గంభీరంగా వుండేది. వారి అభినయం భావద్యోతకమై, ప్రస్ఫుటంగా వుండేది. హిమాలయంకన్న విశాలమైన, అకలంకమైన వారి హృదయం. మహోన్నతాలకు వుండదగిన హృదయం మా రెడ్డిగారి హృదయం. ప్రేమతో లుకాతని హృదయం లేనికే క్షేమింపదగిన కళాభిజ్ఞులు కారేదని విశ్వసించే వాళ్లే నేను. మా రెడ్డిగారి హృదయంలో ప్రేమ చెర్లి ప్రవహించుచుండేది. కరుణ పైకొలుకు తుండేది.

నాటకరంగంమీద వారి సాన్నిధ్యం పరమ సుఖదాయకంగా నే నెప్పుడూ భావించేవాణ్ణి. కబీరు [illegible] రంగంమీద నిలిస్తే రామ[illegible]

భావి[illegible]

"తా[illegible]

మైన [illegible]

వాణ్ణి [illegible]

ప్పుడు నా శనువు పూరితమైందని [illegible] మైందనీ భావించేవాణ్ణి.

"గురుదేవుడు! శిష్యదేవుడు!" (కాక్ గురు కాక్ చేలా!) అనే యీ రెండుమాటలు అకలంక భావ గాంభీర్యంతో వారి హృదయాంతరాళం నుండి వెలువడేవి! కబీరు నేను చెప్పితే మారెడ్డిగారినే చెప్పాలి...అద్వితీయులువారు. అలాంటి వారిని మళ్లీ నేను చూడగలనా!

* * *

ప్రక్కన ప్రాంప్టర్ వుంటేనే గాని రంగంమీద రెడ్డిగారిబండి నడిచేదికాదు. సుబ్బరాఘవయ్యే (రెడ్డిగారిస్వంత ప్రాంప్టరు) లేకపోతే మారెడ్డిగారు నటు దనిపించుకునే వారేకారేమో! ప్రాంప్టరుకు ముందందుకోవలసిన ముక్కకోసం తాను 'వైర్ లెస్ మెసేజ్' లంపటం ప్రేక్షకులు తెలుసుకునే వ్యవధిలేకుండా, మారెడ్డిగారు సరాసరి సంగీతంలోకి దిగిపోయి గంధర్వుడిలా గానంచేస్తూ, ఆ స్వర్గీయగానంలో ప్రాంప్టర్‌ను వాద్యగాండ్లను, సభ్యులందరనూ మంచి శేవాశ్తేనేవారు. వారి పాగమట్టలాగానే వారిపాటకూడా ప్రక్కనుండే వారికి కై వెక్కించేది.

* * *

మా రెడ్డిగారికి నేనంటే ఎంతప్రేమ! వారు బ్రతికియున్నంతవరకు నా హృదయం పల్లవించకుండా వారిని తలిచిందిలేదు. ఇకనో, కంటతడి పెట్టకుండా ఆయనపేరు స్మరించలేను.

* * *

భారతీయ నాటకకళను త్రికరణశుద్ధిగ ఆరాధించవలెననే వాఆశయంతో మారెడ్డిగారు సంపూర్ణముగా ఏకీభవించేవారు. నావలెనే వారున్నూ సంస్కరణ కళిముఖులు; ముందు చూపుకలవారు. తెనాలి "విజయనగర సామ్రాజ్యంపతనం" ప్రదర్శనకు హరిజనులు నాటకరంగంమీద రావటానికి ఆక్షేపించారు. ఆక్షేపణ మా యిద్దరికి కలిగిన సంతోషం కొలె అదగాలి! ఆయుదు[illegible] రిమంచి (ఎక్కడ అల్లారు, ఎక్కడ తెనాలి!) కమ్మటి బిగ్గరగా సెలుగు చెప్పించారు. హరిజనులతో కలసి ఆప్యాయంగా అందరం ఆరగించాము.

ఇటీవల కొంతకాలంగా రెడ్డిగారి ఆరోగ్యం సడలింది. క్రమక్రమంగా క్షీణిస్తూవచ్చారు. తిరిగి కలుసుకోలేకేదు. ఈమధ్య నేనొకమాటు నెల్లూరులో రామదాసునాటకం ప్రదర్శించినప్పుడు రెడ్డిగారు అస్వస్థులైవుండికూడా, నాటక ప్రదర్శనానికి దయచేశారు. మీ "కబీరుపాత్ర"ను మరొకమారు సందర్శించాలి" అన్నాను. అప్పుడు వారి ముఖంలో కలిగిన ఆనందం నేను మరిచిపోలేదు. కాని, దైవం అన్యధా తలిచాడు. స్వర్గంలోవుండే గంధర్వులు రెడ్డిగారి కీభూమిమీద కలిగిన కీర్తిని చూచి ఓర్వలేక తమదగ్గరికి రప్పించుకొనివుంటారు. "కృష్ణదేవరాయలతో బిదె కేగలేక పెద్దన బ్రతికియున్నట్లు"గా కబీరు రెండవ అవతారం పరిసమాప్తి అయింది, రామదాసు ఒంటివాడైనాడు. సోదరి సరోజా లేనేలేదు! 'కపిలవాయి' కలలోనైనా రాడు. శేషగిరి నేను మాసిపోయింది. [illegible] సంపత్తి విడిచిపెట్టేదు. ఆంధ్ర[illegible]

## 60 వేల భారతీయ కార్మికులకు ఓటింగుహక్కు లేకుండచేయుట.

సింహళంలో గ్రామముల అర్డినెన్సు ననుసరించి పల్లెటూళ్ల కమిటీలకు ఎన్నికలు జరుగవు. ఇందువలన 60 మంది వేల భారతీయ కార్మికులకు ఓటులేకుండ చేయబడెను. ఈవిషయమై తమ అసమ్మతిని తెలియచేయుటకై సిలోన్ ఇండియన్ లీగు సింహళప్రభుత్వమునకు ఒక మెమొరాండమును ప్రకటించెను. ఈ లీగుప్రతినిధులు స్టేటుకౌన్సిలు కార్యనిర్వాహక సంఘమును దర్శించి భారత కార్మికులకు గావింపబడిన అత్యాచారమును గూర్చి తెలియజేసిరి.

## గవర్నరు ఉపన్యాసానికి బెంగాలు కాంగ్రెసుసభ్యులు పోకూడదు.

గవర్నరుగారు ఉపన్యసించు సమయాన కాంగ్రెసు సభ్యులు హాజరుకాకూడదని బెంగాలు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ కార్యనిర్వాహక కమిటీ తీర్మానించెను.

1938లో మదరాసురాష్ట్రమందు వృశ్చికాదులైన విషప్రయోగమువలన 122 మంది మరణించిరి. గన్నేరువిషము వలన మరణించినవారు 28. ఇతరవిషములవలన మరణించినవారికంటెను దీనివలన మరణించినవారే అధికులు.

## బెంగాలు కాంగ్రెసుపార్టీ

భూమిని పండించని భూస్వాముల భూమి హక్కులను ప్రభుత్వమువారు కొనివేయవలెనని బెంగాలు అసెంబ్లీ కాంగ్రెసుపార్టీవారొక తీర్మానమునకు నోటీసు యిచ్చియున్నారు.

## మద్రాసు కార్పొరేషన్ సభ్యులకు నేషనల్ డ్రస్సు.

యూనిఫారములు సప్లయిచేయబడని మద్రాసు కార్పొరేషన్ నౌకరులు అధికులకు జాతీయవిధముగ ధోవతి, జుబ్బా, పైపంచను ధరించి ఆఫీసుకు రావచ్చునని ఒక తీర్మానము గద్దె రంగయ్య నాయుడుగారు పంపిరి.

## అగ్నిప్రమాదము.

15 తేది మధ్యాహ్నము కనిగిరి తాలూకా సెలటూరు గొల్లపల్లె అంతయు భగభగరామ[illegible] ఆయెను. పూరిలోవుండు 50 యిండ్లు అన్నియు నాశనమైనవి.

అనకాపల్లి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు పక్షమున పోటీచేయువలెనని అనకాపల్లి కాంగ్రెసు కమిటీవారు తీర్మానించిరి.

అక్షరాక్షరానికి అర్థముగల "పంచాక్షరి"

# జీవామృతము

జీవితోత్సాహము కలుగ చేయును
వాజీకరణము
మృత్యువును దూరము చేయును
తనువునకు దార్ఢ్యము నిచ్చును
ముదమును కలిగించును

మధురమయ జీవనానికి అమృతమయమగు ఆరోగ్యానికి

[illegible]

ఆయుర్వేదాశ్రమం : మదరాసు

స్టాకిస్టులు:- సి. సుబ్బారావు అండ్ సన్సు కెమిస్ట్సు, ట్రంకురోడ్డు, నెల్లూరు.

రెడ్డిపలకు లంపూర్తిమే ఒకవారమువరకు

అపూర్వ అవకాశము, సగము వెలకు,

## ముహూర్త రత్నావళీ,

1.116 ప్రమాణ శ్లోకములు తెలుగు తాత్పర్యముతో అందరికి సులభముగ గ్రాహ్యమగును.
గొప్పజ్యోతిష్యులవలన ప్రకటింపబడినది.
ముహూర్త గ్రంధములలో నిదియే నిర్దుష్టమగు ప్రమాణ గ్రంధము.
మేలు ప్రతి, క్యాలికో బైండు 450 పేజీలు

గ్రంధము వెల రూ. 2. తగ్గింపు వెల రూ. 1.

పోస్టుఖర్చులు ప్రత్యేకము.

యం. జి. సుబ్బరాయ శాస్త్రి అండ్ సన్సు,
జి. టి. మద్రాసు.

## మదనకామేశ్వర లేహ్యం




బలహీనుల పాలిటి సంజీవి. మేహము, నిర్వీర్య విస్పరణ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగువాటిని హరించి మంచిబలమును, కాంతిని వీర్యవృద్ధిని గలిగించు వరప్రసాదము. 2 డబ్బీలువాలును. 20 తులములు డబ్బీ రు. 1—4—0.

## రోజాపుష్ప లేహ్యము

అజీర్ణము, గర్భవాయువు మలబద్ధమును ఖండించి కాలగిరవనము సక్రమముగా కలిగించును. 15 తులముల డబ్బీ రు.0—10—0 [illegible] గలవు. [illegible] పోస్టుఖర్చులు ప్రత్యేకము.

పి. ఏ. అండ్ కంపెనీ, అరుణోదయ సమాజం, [illegible]—నెల్లూరు జిల్లా.
పి.

# జమీన్ రైతు

## రైతు దండు

### తూ. గో. జిల్లాలో సంచార కార్యక్రమం

ఆంధ్రరాష్ట్ర రైతురక్షణయాత్ర వారు యీ నెల 23 తేదిని యీజిల్లాలో ప్రవేశించెదరు. 24వ తేదిని తునిలో విశ్రాంతి తీసుకొని 25 లగాయితు 6 ఆగష్టువరకు యీజిల్లాలో యీదిగువ కార్యక్రమానుసారం ఆయా గ్రామాల్లో సంచారం చేయుదురు. ఆయా గ్రామాల్లో జరుగు సభలకు రైతులెల్లరు హాజరై తమకష్టములను అవసరా[illegible] తెలియజేయవలెను. యింతేగాక యీదిగువ సూచించిన ప్రకారం తాలూకా సభలుకూడా జరుపబడును. గాన ఆయాతాలూకా రైతులెల్లరు విశ్వేసి సభలు రక్షణయాత్ర జయప్రదముగా జరుగునట్లు తోడ్పడ గోరుచున్నాము. యీ సంచారములో రైతు పునర్జీవనకు గాను 'సహాయనిధి' కానుకలు శక్తికొలది యియ్యవలెననియు, యాత్రికులకు తగుసహాయ, సత్కారము లొసగవలసినదని కోరుచున్నాము.

| | | | |
|---|---|---|---|
| 24 | జూలై | | తుని (తునిడివిజన్ మహాసభ) |
| 25 | ,, | ఉదయం | తేటగుంట |
| ,, | ,, | రాత్రి | అన్నవరం |
| 26 | ,, | ఉదయం | కత్తిపూడి |
| ,, | ,, | రాత్రి | పిఠాపురం |
| 27 | ,, | ఉదయం | (పిఠాపురం డివిజన్ మహాసభ.) |
| ,, | ,, | రాత్రి | కిర్లంపూడి |
| 28 | ,, | ఉదయం | పీరవరం |
| ,, | ,, | రాత్రి | జగ్గంపేట |
| 29 | ,, | ఉదయం | గండేపల్లి |
| ,, | ,, | రాత్రి | నల్లచెరువు |
| 30 | ,, | ఉదయం | చిక్కవోలు |
| ,, | ,, | రాత్రి | గొల్లలమామిడి |
| 31 | ,, | ఉదయం | కపాపురం |
| ,, | ,, | రాత్రి | వేళంగి |
| 1 | ఆగష్టు | ఉదయం | వేళంగి (కాకినాడ తాలూకా మహాసభ) |
| ,, | ,, | సాయంకాలం | ద్రాక్షారామ (రామచంద్రపురం తాలూకామహాసభ) |
| 2 | ,, | ఉదయం | కుందూరు |
| ,, | ,, | సాయంకాలం | ముక్తేశ్వరం (అమలాపురం తాలూకామహాసభ) |
| 3 | ,, | ఉదయం | వానపల్లి |
| ,, | ,, | సాయంకాలం | దేవరపల్లి (కొత్తపేటడివిజన్ మహాసభ) |
| 4 | ,, | ఉదయం | ర్యాలి |
| ,, | ,, | రాత్రి | ఉచ్చిలి |
| 5 | ,, | ఉదయం | వేమవరం |
| ,, | ,, | రాత్రి | రాజమండ్రి |
| 6 | ,, | | సీతానగరం (రాజమండ్రి తాలూకా మహాసభ) |

మిగిలినది 8 పేజీ 1 కాలంలో చూడుడు.

## గౌ॥ బెజవాడ గోపాలురెడ్డిగారు

మద్రాసు ప్రభుత్వ స్థానిక పరిపాలనాశాఖ మంత్రి.



వయస్సు 30. మూడుసార్లు 20-5-30, 1-9-30, 26-6-32 తేదీలలో శిక్ష విధింపబడి జైలుకు వెళ్లిరి.

వీరు నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో గొప్ప కుటుంబమునకు చెందినవారు.

జననం 1907 ఆగష్టు మాసమున. 1921 జనవరిలో నాగపూరు కాంగ్రెసులో విద్యార్థులు సర్కారు పాఠశాలలను వదలవలయునని గావించబడిన తీర్మానము ననుసరించి 4-వ ఫారము చదువుచుండిన రెడ్డిగారు చాలించుకొని బందరు ఆంధ్ర జాతీయ కళాశాలలోచేరి. 1924 జూలైవరకు అక్కడ విద్యనభ్యసించిరి. తరువాత రవీంద్రనాథటాగూర్ గారి విశ్వభారతిలో కళాశాల విద్యను పూర్తిచేసిరి. అచ్చట బెంగాలీ, గుజరాత్, హింది భాషల నభ్యసించిరి. 1927 జూలైలో విద్యాభ్యాసానంతరం గృహోన్ముఖులైరి. 1926 లో 19-వ యేటనే ఆసాంలో జరిగిన గౌహతి కాంగ్రెసుకు వెళ్లిరి.

1928 మార్చిలో మరల శాంతినికేతన్, బీహారు, సంయుక్తపరగణాలు, ఢిల్లీ, రాజపుతానా, గుజరాత్, మహారాష్ట్రములు తిరిగి, పూనాలో తిలక్ జాతీయవిద్యాభ్యాసం ఒకమాసం సాగించి జూలైలో తిరుగా బుచ్చికివచ్చిరి.

1930 మార్చి 10 తేది నెల్లూరు జిల్లాకాంగ్రెసు సంఘసభలో సత్యాగ్రహసమరానికి సైనికుడుగా నుండుటకు చేరిచ్చెను. ఎప్రెల్‌లో పల్లెపాటి ఆశ్రమమున జరిగిన యువజనసభ కధ్యక్షత వహించెను. 11-4-30 దిన సత్యాగ్రహ మొదటి జట్టుకు నాయకత్వంవహించి మైపాడులో ఉప్పు చట్టమును ధిక్కరించిరి. మేనెలలో గోగులపల్లె ఉప్పుసత్యాగ్రహంలో పాల్గొని ప్రచారముచేసిరి. 2-5-30 తేదిన జిల్లా కలెక్టరువారిచే 8 నెలల కఠినశిక్షను, రు 50 లు జుల్మానా విధింపబడిరి.

విడుదలానంతరం 25-8-30 కడలూరు జైలునుండి విడుదలగావించబడిరి.

29-8-30 తేది నెల్లూరుకు ఉదయం 11 గంటలకు ఎక్స్‌ప్రెస్‌లో విశ్వేసి మధ్యాహ్నము 2 గంటలకు మాలవ్యా, అన్సారీ, పటేల్ మొదలగు నాయకులను అరెస్టుచేసినందులకు సమ్మెకట్టిన వెంకటగిరి రాజాగారికాలేజీ విద్యార్థుల ఉత్సవానికి నాయకత్వం వహించి అరెస్టుకాబడి 1-9-30 నెల్లూరు సబ్ మాజిస్ట్రేటు గారిచే 18-4-30 తేదిన మైపాటి ఉపన్యాసానికని 6 మాసాలు కఠినశిక్ష విధింపబడిరి. శిక్షానంతరం 7-2-1931 తేది విడుదలకాబడిరి.

1931 మార్చినుండి అఖిలభారత కాంగ్రెసు సభ్యులుగ వున్నారు. 1931 జూలైలో రాష్ట్ర సంఘ కార్యదర్శిగా ఎన్నుకోబడిరి.

1931 సెప్టంబరులో బుచ్చి కల్లు అంగడివద్ద పికెటింగుచేసిరి.

18-5-1932 తేదిన నెల్లూరులో 144 సెక్షను తిరస్కరించి అరెస్టుకాబడి 26-5-32 తేదీన కావలి డిప్టికలెక్టరువారిచే 18 నెలలు కఠినశిక్షను రు 500 జుల్మానా విధింపబడిరి. 30-6-33 తేది విడుదలకాబడిరి.

1933 లో గాంధిజీ హరిజననిధి చందాలకు ఎక్కువగ తోడ్పడిరి.

1934 లో ఢిల్లీ అసెంబ్లీస్థానానికి అభ్యర్థిగ దరఖాస్తుపెట్టిరి. మద్రాసు శాసనసభకు వీరికి అవకాశమియ్యవలయునని తలంచి వీరి దరకాస్తును అంగీకరించక రంగాగారికి అవకాశమియ్యబడెను.

1935 అక్టోబరులో జరిగిన జిల్లాబోర్డు ఎన్నికలలో చిత్తూరు, అనంతపురం, కడప, కర్నూలు, పశ్చిమగోదావరి జిల్లాలలో ప్రచారముచేసిరి. చిత్తూరు జిల్లాలో కాంగ్రెసు ఎలక్షన్ ఆఫీసరుగ పనిచేసిరి.

1936 లో పోటీలేకుండా కోవూరుఫిర్కానుండి జిల్లాబోర్డుసభ్యులుగ ఎన్నుకొనబడిరి. జిల్లాబోర్డు అధ్యక్షపదవికి పోటీచేసి ఒక్కఓటుతో ఓడిపోయిరి. 1937 ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీఎన్నికలలో కౌన్సిలుప్రెసిడెంటుగ వుండిన బెజవాడ రామచంద్రారెడ్డిగారిని 13599 ఓట్లు భేదముతో ఓడించిరి.

14-7-37 తేది మద్రాసు ప్రభుత్వమునకు స్థానికపరిపాలనాశాఖకు మంత్రులుగ కాంగ్రెసు పక్షమున నియమింపబడిరి.

---

### గవర్నమెంటు నౌకరులకు ఖద్దరు యూనిఫారములు.

ఇకమీదట నౌకరులకు ప్రభుత్వమువారిచే సప్లయిచేయబడు యూనిఫారములన్నియు ఖద్దరులోనే యుండవలెనని ప్రాంటియర్ అసెంబ్లీ సభ్యుడు యల్. ఛక్‌జూరామ్ గారొక తీర్మానము పంపియున్నారు.

---

Printer, Publisher and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.